# జూనియర్ కాలేజ్ మోడల్ స్కూల్ హాస్టల్ లో సుదర్శన.

-వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన.
-ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ పి సింధూజ
-తహసిల్దార్ వినోద్



కోరుట్ల జూలై 25 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ పి సింధూజ ఆధ్వర్యంలో కథలాపూర్ తహశీల్దార్ వినోద్ తో కలిసి శుక్రవారం కథలాపూర్ మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీ మోడల్ స్కూల్ హాస్టల్ లను సందర్శించి విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్య విద్యను అందించారు హాస్టల్ గదులు వంటగది స్టోర్ రూమ్ బాత్ రూమ్ లు తనిఖీ చేసి వార్డెన్ కు తగు సూచనలు చేశారు ఈకార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీధర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ అభిషేక్ ఏఎన్ఎం శిరీష ఆశా కార్యకర్త దేవిక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అనిత జూనియర్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపల్ అచ్యుత్ రాజ్ అధ్యాపకులు పాల్గొన్నారు

# స్వర్ణ ప్రాసన వల్ల అనేక ప్రయోజనాలు.

-స్వర్ణప్రాసన అమృతంలా పని చేస్తుంది.
-స్వర్ణప్రాసనకు రోజురోజుకు పెరుగుతున్న అపూర్వ స్పందన.
-డాక్టర్ గంప లక్ష్మీ నరేష్



కోరుట్ల జూలై 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల కోరుట్ల దేవా ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ లోనే కాకుండా ఇప్పుడు జగిత్యాలలో కూడా స్వర్ణపాసన సెంటర్ ను ప్రారంభించినట్లు డాక్టర్ గంప లక్ష్మీ నరేష్ తెలిపారు స్వర్ణపాసన శిబిరాన్ని ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున నిర్వహిస్తుంటారు ఈ స్వర్ణ ప్రాసన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లలకు వినియోగిస్తున్నారు స్వర్ణప్రాసన యొక్క ప్రయోజనాలు మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్వను పెంచుతుందని రోగనిరోధక శక్తిని పెరుగుదలను పెంచుతుందని శారీర కణజాలాలను పునరుజ్జీవింప చేస్తుందని తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ నుండి రక్షణ కల్పిస్తుందని వెచ్చదనం జీర్ణక్రియ ఆకలిని ప్రోత్సహిస్తుందని ఇట్టి స్వర్ణ ప్రాసన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించగా స్థానిక పట్టణ పరిసర ప్రాంతాల నుండి సుమారు 200 మంది చిన్నారులు ఇట్టి స్వర్ణప్రాసన వినియోగించుకోవడం జరిగిందని తరచూ జలుబు దగ్గు బారిన పడటం జీర్ణక్రియ అస్వస్థలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణ ప్రాసన అమృతంలా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాసన చుక్కలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని కావున స్వర్ణ ప్రాసన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలియజేశారు ఇట్టి స్వర్ణ ప్రాసన వలన అనేక లాభాలు ఉన్నాయని గతంలో పూర్వీకులు దీనిని ఉపయోగించే వారిని ప్రస్తుతం డాక్టర్ ప్రభాకర్ ఆదేశాల మేరకు మళ్లీ ఇట్టి స్వర్ణ ప్రాసన కార్యక్రమాన్ని చేపట్టి చిన్నారులను ఆరోగ్యవంతులుగా చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు కావున కోరుట్ల జగిత్యాల పట్టణ ప్రజలే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకొవాలని మీ యొక్క పిల్లలకు తరచూ వచ్చే దగ్గు జలుబుల నుండి ఉపశయనం పొందడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు స్వర్ణప్రాసన వేయించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందిస్తారని ఆశిస్తున్నామన్నారు

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

-పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా



మెట్ పల్లి జూలై 25 (వుదయం విలేఖరి) ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాలకు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా కోరారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ వచ్చే వారం రోజుల పాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారని అందువల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని అత్యవసరమైతే తప్పి బయటకు వెళ్ళకూడదని కోరారు వరద ప్రవాహం ఉన్న వంతెనలు కల్వర్ట్ రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని తడిగా ఉన్న కరెంట్ పోల్స్ ట్రాన్సఫర్స్ తాకవద్దని శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని వరద నీరు వెళ్లే నాలాలు మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. %శ్రీ% విద్యుత్ స్తంభాలు చెట్లు విరిగివడే ప్రమాదాలు గతంలో చూశామని కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు వర్షాలు వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని కానీ అన్నింటి కన్నా ముఖ్యంగా ఎవరికి వారు వ్యక్తి గత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు అత్యవసరమైతే ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ హఫీజ్ షాహిద్ హుస్సేన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు

# శ్రావణ మాస రుద్రాభిషేకం ప్రారంభం.



కోరుట్ల జూలై 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జవహర్ రోడ్డు నందు గల ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని పట్టణ పురోహితులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో శివునికి అభిషేకం అన్న పూజా అత్యంత వైభవంగా నిర్వహించారు ముందుగా గణపతికి పూజా పుణ్యాహవాచనం చేసి ప్రధాన కలశ స్థాపన చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అల్లాడి ప్రవీణ్ తాటికొండ ఆంజనేయులు చిత్రాల వినోద్ మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధుల సంరక్షణకు ఆర్డీవో ఆదేశాలు



జగిత్యాల జులై 25 (వుదయం ప్రతినిధి) కొడుకులు కోడళ్లు తమను పోషించక పోగా తమ పేరు మీద పట్టా ఉన్న 10 ఎకరాల భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని సారంగపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన వృద్ధ తల్లిదండ్రులు కస్తూరి రాజం యశోద లు సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ సాయంతో ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేశారు ఈమేరకు కొడుకులు నాగరాజు వెంకట రమణ లు ప్రతి నెల తల్లిదండ్రుల పోషణకు చెరి 3 వేలు రూపాయలు ఇవ్వాలని ఆ తల్లిదండ్రులకు తమ స్వగృహంలోనే నివసించుటకు కుమారుల నుంచి తగు రక్షణ కల్పించాలని సారంగపూర్ పోలీసు స్టేషన్ ఎస్ఐ కి తహసీల్దార్ లకు ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు ఆ వృద్ధ తల్లిదండ్రుల వెంట సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కౌన్సెలింగ్ అధికారి పిసి హన్మంత రెడ్డి ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు దిండిగాల విఠల్ వేముల దేవరాజం తదితరులు పాల్గొన్నారు

## మధిర మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్రైడే,డ్రైడే కార్యక్రమము



మధిర జూలై 25 (వుదయం ప్రతినిధి) ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రతి శుక్రవారం ఫ్రైడే,డ్రైడే కార్యక్రమములో భాగముగా శుక్రవారం మధిర మున్సిపల్ కమిషనర్ కమిషనర్ ఆధ్వర్యంలో పలు వార్డులలో ఫ్రైడే- డ్రై డే కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న వలన డెంగ్యూ, మలేరియా మరియు టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,వాడకంలో లేని కులర్లు,తొట్టిలు మరియు టైర్ల లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గోపాల్ రావు,వార్డు ఆఫీసర్ లు, మెప్మా ఆర్పీ లు,మున్సిపల్ సిబ్బంది మరియు ఆశ వర్కర్ లు, హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఈ నెల 31న ఉచిత కంటి చికిత్స శిబిరం



నాగర్ కర్నూల్ జూలై 25 (వుదయం ప్రతినిధి)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 31న గురువారం నాడు ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొ్ట్ర బాలాజీ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుకొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ మర్యాదపూర్వకంగా కలిసిన డీఈ ఆనంద్ కుమార్



జగిత్యాల జూలై 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మున్సిపల్ నూతన డిఈ గా బాధ్యతలు చేపట్టిన ఆనంద్ కుమార్ శుక్రవారం జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన ఏ ఈ శరత్ తదితరులు పాల్గొన్నారు

## మై హెూమ్ సిమెంట్ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా సిమెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ సమావేశం

మేళ్లచెరువు /హుజూర్నగర్ జులై 25 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో మై హెూమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వేళ్లచెరువు వారి ఆధ్వర్యంలో సౌత్ ఇండియా సిమెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ 6వ ఇంటర్ ప్లాంట్ సమావేశము శ్రీనగర్ కాలనీ నందు నిర్వహించారు. ప్రతి సంవత్సరం జరిగే సౌత్ ఇండియన్ సిమెంట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ సమావేశం ఈసారి మై హెూమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగింది. సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) చంద్ర శేఖర పాండే , అసోసియేషన్ సి.ఇ.ఓ గోపినాథ్ మరియు సి.ఐ.ఐ ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సమావేశాన్ని ప్రారంభించి స్వాగత ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం అయిన విద్యుత్ వినియోగం మరియు వేస్ట్ హిట్ రికవరీ ప్లాంట్స్ పై మై



హెూమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అవలంబిస్తున్నటువంటి ఉత్తమమైన మరియు శాస్త్రీయ ప్రమాణాల పై సంస్థ ప్లాంట్ హెడ్ ఎన్. శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విపులంగా వివరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలా పరిశ్రమ ప్రతినిధుల యొక్క సమావేశం వల్ల వివిధ శాస్త్రీయ పద్ధతులపై అవగాహన ఏర్పడి తద్వారా పరిశ్రమలు తక్కువ ఖర్చుతో ఉన్నతమైన ఉత్పత్తులను సాధిస్తూ సిమెంట్ పరిశ్రమల యొక్క మనుగడకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రల సిమెంట్ సంస్థల ప్రతినిధులు పాల్గొని మై హెూం పరిశ్రమ మరియు గనులను సందర్శించారు అలాగే వారి యొక్క సంస్థలో తీసుకున్నటువంటి ఉన్నతమైన ప్రమాణాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించినారు. ఇట్టి కార్యక్రమంలో సిస్మ ప్రతి నిధులు, సీఐఐ ప్రతినిధులు పాల్గొన్నారు

# జ్యూవెల్లరి షాప్ యజమానులకు అవగాహన సదస్సు.

-జ్యూవెలరీ షాప్ యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై సలహాలు సూచనలు.
-మెట్పల్లి డివిజన్ పోలీస్ అధికారి రాములు
-కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు
-సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి

కోరుట్ల జూలై 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ వాసవి భవన్లో శుక్రవారం మెట్పల్లి డివిజన్ పోలీస్ అధికారి ఏ రాములు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి లు స్థానిక స్వర్ణకార సంఘం వ్యాపారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డివిజన్ పోలీస్ అధికారి రాములు మాట్లాడుతూ సూర్యాపేట జ్యూవెలరీ షాప్ లో జరిగినటువంటి దొంగతనాల గురించి కోరుట్ల పట్టణంలో ఉన్న జువెలరీ షాప్ నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సలహాలు సూచనలు అందజేశారు ముఖ్యంగా సెక్యూరిటీ బాగుంటేనే వాళ్ళ వ్యాపారం అంతా బాగుంటుందని దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో డివిజన్



పోలీస్ అధికారి రాములు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి కోరుట్ల పట్టణ జ్యూవెలరీ షాప్ యజమానులు పాల్గొన్నారు

# అర్ధరాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం.

-జిల్లా సుపరేండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్
-అర్ధరాత్రి సమయంలో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ.

జగిత్యాల జూలై 25 (వుదయం ప్రతినిధి) శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్ పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ తెలిపారు గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని జగిత్యాల కోరుట్ల ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించి అదికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలో భద్రత భావం ను పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష్యమని రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చునన్నారు అనుమానాస్పదంగా



తిరుగుతున్న వ్యక్తులను తనిఖీ చేయడంతో పాటు వారి వేలి ముద్రలను సేకరించి గత నేర చరిత్ర గల నిందితులతో సరిపోల్చడం జరుగుతోందన్నారు అలాగే అనుమానాస్పద అక్రమ కార్యకలాపాలను అడ్డుకునే ఉద్దేశంతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతం ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు

# అష్టలక్ష్మి దేవాలయం శ్రావణమాసం వేడుకలు ప్రారంభం.

కోరుట్ల జూలై 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శ్ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వేడుకల్లో భాగంగా అమ్మవారికి గాజులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వహాకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విచ్చేసిన



భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకుడు బూరుగు రామస్వామి గౌడ్ తో పాటు ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ పురుషోత్తం కోటగిరి మహేష్ ఇల్లెందుల వెంకట్రాములు వెంకటేశ్వరరావు చిలుక గంగాధర్ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీపేరంబదూరి శ్రీనివాస్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు.

**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**
**-2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు నాటవద్దు**



జగిత్యాల జూలై 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఫారెస్ట్ రేంజ్ అధికారి (ఎఫ్ఆర్ఓ) ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మొక్కలు నాటారు వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని టీ గార్డు కర్రలు వేసవికాలంలో తప్పకుండా మొక్కలను పెంచడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 47 లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామన్నారు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు ప్రతి శాఖ మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్ కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలన్నారు ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు మెయింటైన్ చేయాలన్నారు 2 మీటర్ల ఎత్తు ఉండేటట్లు చూడాలన్నారు అదేవిధంగా విద్యుత్ వైర్లు స్తంభాల కింద మొక్కలు నాటొద్దని అధికారులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ ఎంపీడీవో స్వరూప తహసిల్దార్ కిరణ్ కుమార్ ఫారెస్ట్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కస్తూరిబా పాఠశాలను సందర్శించిన డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ



జయశంకర్ భూపాలపల్లి జులై 25(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను మహాదేవపూర్ డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ మహాదేవపూర్ కేజీబీవీ పాఠశాలకు ప్రత్యేక అధికారిగా నియమించి పాఠశాల తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో నేడు కస్తూరిబా పాఠశాల సందర్శించి తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు బాలికల పాఠశాల కావడంతో వారి రక్షణ నిమిత్తం హాస్టల్ చుట్టూ ప్రహరి గోడ తక్షణమే నిర్మాణం చేయాలని కలెక్టర్ నివేదించడం జరిగింది అదేవిదంగా మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# తేనెటీగల పెంపకం పై మూడు రోజుల సామాగ్రా శిక్షణ పూర్తి

**-మహిళల అభివృద్ధికి తేనెటీగల పెంపకం ఎంతో ఉపయోగకరం: ఏరియా జీఎం షాలెం రాజు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 25 (వుదయం ప్రతినిధి)జీకే ఓ సి మరియు వీకే కోల్ మైన్ ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు అందించాలనే ఒక సామాజిక బాధ్యత తో సింగరేణి మేనేజ్మెంట్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరాం నాయక్ ఐఆర్ఎస్ మార్గదర్శకత్వంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు ఆధ్వర్యంలో చేపట్టిన తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలిచింది అన్నారు. సిఎస్ఆర్ కార్యక్రమం కింద మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ త్రిపుర వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి 100 మంది మహిళలు ఈ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకొని మూడు రోజుల సామాగ్రా శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా 25 -7 -2025 రోజు ఆర్సి,ఓ,ఏ క్లబ్ రుద్రంపూర్ లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఏరియా జనరల్ మేనేజర్ ఏం.షాలెం రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేనెటీగల పెంపకం ప్రకృతి, పంటల రక్షకుడు మరియు తేనా అనేది ఆరోగ్యాన్ని కాపాడే సహజ ఆహార పదార్థం మాత్రమే కాకుండా ప్రతిరోజు మన ఆరోగ్య జీవన శైలికి ఎంతో తోడ్పడుతుందని తేనెటీగల పరాగసంపర్కం ద్వారా వ్యవసాయ పంటల దిగుబడి పెరుగుతుందని రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో తేనెటీగల పాత్ర అనివార్యం అందువల్ల ఈ వ్యవసాయ పద్ధతి ప్రకృతిలో మమేకమయ్యే ఒక సుస్థిర మార్గం అని తెలిపారు. అలాగే ఈ శిక్షణ ద్వారా మహిళలు తమ ఇళ్ల వద్దే తేనెటీగల పెంపకం చేసి అదనపు ఆదాయాన్ని పొంది ఆర్థికంగా స్వలంబన సాధించగలరని కుటుంబాలను అభివృద్ధి చేసి సమాజానికి మార్గదర్శకులుగా నిలువగలరని శిక్షణ కార్యక్రమం పూర్తయిన తర్వాత లబ్ధిదారులందరికీ ఉచితంగా తేనెటీగల పెంపక బాక్స్ మరియు అవసరమైన కిట్ ఫేస్ మాస్కులు చేతులకు వేసుకోవడానికి గ్లౌజులు అందజేయబడుతుందని అదనంగా ఇంకా ఏవైనా సందేహాలు లేదా సూచనల కోసం మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ బృందం రెండు సంవత్సరాల పాటు నిరంతర మార్గదర్శకత్వం మరియు సాంకేతిక సహాయాన్ని అందిస్తుందని లబ్ధిదారులకు సులభంగా సేవలు అందించడానికి మన ప్రాంతంలో వారి ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమం మహిళలకు ఉపాధి మాత్రమే కాదు ఆత్మవిశ్వాసం మరియు గౌరవప్రదమైన జీవన విధానాన్ని ఉపాధిని మాత్రమే కాకుండా వారి జీవితాలను సుస్థిర మరియు ఆత్మవిశ్వాసంతో నింపుతుందని మాకు గట్టి నమ్మకం కూడా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ తో పాటు కొత్తగూడ ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ,ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్య కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జీఎం జివి .కోటిరెడ్డి ,ఏజీఎం కె .కాన సుమలత, డీజీఎం పర్సనల్ జీవి. మోహన్ రావు, డివై పిఎం జి.హరీష్, రాజ్వాలియ మాలిక్ మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ట్రైనర్ మరియు మహిళ అభ్యర్థులు పాల్గొన్నారు.

# మసీదుల అభివృద్ధి గురించి మంత్రిని కలిసిన షేక్ మమ్మద్



మెట్ పల్లి జూలై 25 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణంలోని మసీదుల అభివృద్ధి గురించి జిల్లా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి విన్నవించినట్లు మాజీ ఏఎంసి డైరెక్టర్ షేక్ మమ్మద్ తెలిపారు షేక్ మహ్మద్ విలేకరులతో మాట్లాడుతూ మెట్పల్లి పట్టణంలోని మసీదులు అభివృద్ధికై జిల్లా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి మసీదులలో ఉన్న సమస్యలను మసీదుల అభివృద్ధి గురించి మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి మసీదుల అభివృద్ధికై తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని మెట్పల్లి పట్టణానికి చెందిన మాజీ ఏఎంసి డైరెక్టర్ షేక్ మమ్మద్ తెలిపారు

# డ్రైనేజీ సిసి రోడ్డుకు నిధ్ర మంజూరు చేయాలి.

**-ఎమ్మెల్యే సంజయ్ కు వినతిపత్రం సమర్పించిన గణేష్ నగర్ నర్సింగాపూర్ రోడ్డు కాలనీవాసులు.**



జగిత్యాల జూలై 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 8వ వార్డు గణేష్ నగర్ నర్సింగాపూర్ రోడ్డు కాలనీవాసులు శుక్రవారం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి 8వ వార్డు గణేష్ నగర్ నర్సింగాపూర్ రోడ్డులో డ్రైనేజీ సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు

# పూడీన్ బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియం ప్రారంభం.

**-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**
**-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**



జగిత్యాల జూలై 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాల మేరకు తేదీ 25 ఏడూ 2025 శుక్రవారం 36.5 0 లక్షల రూపాయల విలువ కలిగిన బ్యాడ్మింటన్ పూడెన్ ఇండోర్ స్టేడియంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలిసి ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ పూడెన్ బ్యాడ్మింటన్ క్రీడాకోటులను పి అండ్ ప్లే పథకం కింద జిల్లా యువజన క్రీడల అధికారి ఆధ్వర్యంలో నిర్వహించుటకు క్రీడాకారులకు అనుసంధానం చేయబడినది ఈ కార్యక్రమంనకు జిల్లాలోని ఆసక్తి కలిగిన విద్యార్థి క్రీడాకారులు సీనియర్ క్రీడాకారులు ఉద్యోగ క్రీడాకారులు మొదలగు వారు పాల్గొనడం జరిగిందని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు

# దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్



జన్నారం, జూలై 25(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని కేతేశ్వర స్వామి శివాలయంలో దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు లక్షెట్టిపేట సిఐ డి.రమణమూర్తి,ఎస్ఐ జి.అనూష తెలిపారు.ఆలయ పూజారి రేగుంట భూమయ్య కంకాలమ్మ గుట్టపైన కేతేశ్వర స్వామి శివాలయంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుడిలోని వస్తువులు చిందరవందరా చేసి హుండీలోని డబ్బులు ఎత్తుకొని పోయారని ఫిర్యాదు చేశారు.పూజారి ఫిర్యాదు తో రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు జన్నారం పోలీసులు మూడు టీములుగా విడిపోయి దొంగతనం జరిగిన కొద్ది గంటల్లోనే జన్నారం పట్టణానికి చెందిన నిందితుడు కొండపల్లి అశోక్ ను పట్టుకున్నారు. నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ లు తుకారం,సురేష్,సంతోష్,శ్రీనివాస్ లను పోలీసులు అభినందించారు.

# భూపాలపల్లి జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ గా బోట్ల సుధాకర్ నియామకం



హనుమకొండ, జూలై 25(వుదయం జిల్లా ప్రతినిధి) : రేగొండ మండలం, గ్రామంలో జన్మించి ప్రాథమిక విద్యను రేగొండ జడ్పీఎస్సీ స్కూల్లో పూర్తిచేసుకుని ఇంటర్మీడియట్ ను వరంగల్ సిపిఎం లో చదివి డిగ్రీని కాకతీయ డిగ్రీ కాలేజీలో పూర్తిచేసుకుని అనంతరం కాకతీయ యూనివర్సిటీ లా కాలేజీ లో 2006లో లా డిగ్రీపొంది 2007 వ సంవత్సరంలో అడ్వకేట్ గా ఎన్రోల్ అయి అప్పటినుండి న్యాయవాదిగా పరకాల కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ భూపాలపల్లి జిల్లాగ ఏర్పడిన తర్వాత జిల్లా కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ క్రిమినల్ మరియు సివిల్ కేసులలో ప్రావీణ్యం పొంది అనేక మైనటువంటి కేసులలో గెలుపొందాడు దళిత వర్గానికి చెందిన బొట్ల సుధాకర్ నియామకాన్ని కృతజ్ఞతలు జిపిగా నియామకరానికి సహకరించిన జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు, స్థానిక శాసనసభ్యులు సత్యనారాయణ రావు లకు బోట్ల సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బొజ్జం రమేష్ పటేల్ నియామకం

పరకాల, జూలై 25(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు గా బొజ్జం రవేష్ పటేల్ ను నియమించారు. శుక్రవారం రోజున వేములవాడలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ నియామక పత్రాన్ని బొజ్జం రమేష్ పటేల్ కు అందజేశారు. ఈ సందర్భంగా బొజ్జాం రమేష్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం కోసము అహర్నిష్యుడు కృషి చేస్తానని ఆయన అన్నారు. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షునిగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం



పురుషోత్తం రావు పటేల్, మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మామునూరు ఎయిర్‌పోర్టుకు మలి అడుగు!

**- వరంగల్ ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**-ఎయిర్ పోర్ట్ నిర్మాణం కావాల్సిన భూసేకరణ నిమిత్తం 205 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం**
**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



వరంగల్, జూలై 25(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ నగర అభివృద్ధికి దోహదపడే మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య అన్నారు. భూసేకరణ నిమిత్తం 205 కోట్లు విడుదల చేస్తూ నేడు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఎంపీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. విమానాశ్రయ ఏర్పాటుకు సాంకేతిక అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల పరిమితిపై ఇప్పటికే కేంద్రం నుంచి అనుమతి పొందిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నిధులు విడుదల చేయడం ద్వారా తన నిబద్ధతను మరోసారి చాటుకుంది అని పేర్కొన్నారు. ఎంతో గొప్ప చారిత్రక ప్రాధాన్యం కలిగిన వరంగల్ నగర అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి అన్నారు. వరంగల్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఆకాంక్షలకు ఈ నిర్ణయం ఒక ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. ఇప్పుడు కేంద్ర విమానయాన శాఖ కూడా రాష్ట్ర ప్రభుత్వ చొరవను దృష్టిలో ఉంచుకొని ఎయిర్పోర్ట్ నిర్మాణ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రంథాలయ జిల్లా చైర్మన్ గా కోట నియామకం అభినందనీయం

జయశంకర్ భూపాలపల్లి జులై 25(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా కోట రాజబాబు నియామకం అభినందనీయమని మైనార్టీ నాయకులు అన్నారు శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని కోట రాజబాబు నివాసంలో మర్యాదపూర్వకంగా నూతన చైర్మన్ కోట ను కలిసి శాల్వలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయా చైర్మన్ గా విద్యావంతుడైన కోట రాజబాబు నియామకం కావడం అభినందనీయమని అన్నారు మహాదేవపూర్ ప్రాంతానికి చెందిన వారికి గ్రంథాలయ జిల్లా చైర్మన్ పదవి రావడం ఈ ప్రాంత అభివృద్ధికి శుభసూచికమని దానిలో భాగంగానే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో జిల్లాలోని గ్రంధాలయాలు అభివృద్ధి చెందే విధంగా అదే కాక పాఠశాలలలో సైతం విద్యార్థిని విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పై అవగాహన కలిగే విధంగా అభివృద్ధికి కోట రాజబాబు కృషి చేస్తారని



దానితోపాటు మంథని నియోజకవర్గంలో మహాదేవపూర్ తాలూకాగా ఉన్నప్పటినుండే కోట రాజబాబు రాజకీయ ప్రవేశం చేశారని నాటి నుండి నేటి వరకు తాలూకా గా ఉన్న మహాదేవపూర్ ప్రాంతంలోని ప్రతి అంశంపై అవగాహన ఉందని గ్రంధాలయాలతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు అశ్రర్ ఖురైషి, మైనార్టీ నాయకుడు అబ్దుల్ మజీద్, సీనియర్ జర్నలిస్ట్ మిర్జా ముబీన్ అహ్మద్ బేగ్, ఓబీసీ సంఘం మహాదేవపూర్ మండలాధ్యక్షుడు పోలు మొండయ్య, తోపాటు తదితరులు పాల్గొన్నారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత.



కోరుట్ల జూలై 25 (వుదయం ప్రతినిధి) ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కోరుట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి ప్రజలను కోరారు శుక్రవారం పట్టణంలోని 16 వ వార్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా వార్డులో ఇంటింటా తిరుగుతూ ఇంటి పరిసరాల్లో ఉండే వస్తువులలో నీటి నిల్వలను తీసివేయాలని అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం లో ఇంట్లో ఉన్న పాత వస్తువులలో వర్షపు నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతాయని అన్నారు వాటి వల్ల అనేక వ్యాధులు వ్యాప్తిస్తాయని వాటిలో నీటి నిల్వలు లేకుండా చూడాలని కోరారు కూలర్లు కొట్టిన కొబ్బరి బోండాలు పాత టైర్లు ఇతర నీటి నిలువ ఉండే వస్తువులను ఇంట్లో ఉండకుండా చూడాలని వాటిలోని నీటిని తొలగించాలని కోరారు ఈకార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారి జగదీశ్వర్ ఆర్పీ పావని ఆశా వర్కర్ కంబ రాధిక బలిజ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు వద్ద ఏర్పడిన గుంత చుట్టు జెండా తోరణాలు పాతుతున్న కానిస్టేబుల్ హనుమంతు

**-శభాష్ కానిస్టేబుల్ హనుమంతు అంటున్న గ్రామస్తులు**



భద్రాద్రి కొత్తగూడెం జులై 25 (వుదయం ప్రతినిధి)అతను అంతరిలా చూస్తూ వెల్లిపోలేదు వ్యవస్థలోని లోపాలపైన విమర్శించుకోకుండా తన వల్ల అయిన సహాయం చేసి ఎవ్వరూ కూడా ప్రమాదాలభారీన పడి క్షతగాత్రులు కావద్దని భావించాడు. వెంటనే తాను డ్యూటీలో చేరినప్పుడు చేపించిన ప్రతిజ్ఞ గుర్తుకు వచ్చింది. జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రమాద ప్రాంతమని తెలిపేలా తనకు అందుబాటులో ఉన్న జెండా తోరణాలను సేకరించి గోతి చుట్టూ కట్టి తన వృత్తి ధర్మాన్ని నిలుపుకున్నాడు కానిస్టేబుల్ హనుమంతరావు. వివరాలు ఇలా ఉన్నాయి. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ పరిధిలో ప్రగతి వనంవద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా రోడ్డుకు రెండువైపులా గోతులను తొవ్వారు కాని గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పనులు నిలిచిపోయాయి. గోతుల్లో నీరు చేరింది. అవి గోతుల్లా లాగా అగుపడకుండా నీటితో రోడ్డుకు సమాంతరంగా మారడంతో రాత్రి వేళల్లో తెలియని వ్యక్తులు రోడ్డు అనుకొని గోతిల్లో పడితే వాహనదారులు క్షతగాత్రులు అవుతారు. ప్రమాద తీవ్రత ఎక్కువ అయితే చనిపోయే ప్రమాదం ఉంది. ప్రమాద బారిన పడితే ఒక కుటుంబం పరిస్థితి ఏమిటి అని, జరగరానిది జరిగితే కుటుంబానికి జరిగే లోటును పూడ్చలేమని భావించి. ఇది ప్రమాద ప్రదేశం అని తెలిపేలా వర్షంలో తడుస్తూ తమకు దగ్గరలోని కిందపడి ఉన్న ఒక పార్టీకి చెందిన తోరణాన్ని అతడు, అతని స్నేహితులు, మునవర్, ఈశ్వర్ సహాయంతో ఆ తోరణాలను పనిప్రదేశం చుట్టూ కర్రను పాతి ప్రమాద సూచకగా తెలిపే విధంగా ఏర్పాటుచేశాడు. గతంలో కూడా హనుమతరావు రాత్రి డ్యూటీని ముగించుకొని రుద్రంపూర్ తన ఇంటికి వస్తున్న క్రమంలో హెడ్ ఆఫీస్ వద్ద ద్విచక్ర వాహనదారుడు ప్రమాదంలో గాయపడిన కొట్టుకుంటూ ఉంటే అందరూ చూస్తూ వెళ్లిపోయారు కానీ హనుమంతు వ్యక్తిని వెంటనే ఆసుపత్రిలో చేర్చి ప్రాణదానం చేసిన సంఘటన కూడా ఉంది. హనుమంతు అతని మిత్రులుచేసిన పనిని గ్రామస్థులు అభినందించారు.

# అప్పుల తెలంగాణను ఆర్థిక పరిపుష్టికి కృషి

- పదేళ్ళ పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలే
- కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సుభిక్షం
- సేవ చేసే అవకాశం ప్రజలిచ్చారు
- నియోజకవర్గ అభివృద్ధికి 500 కోట్లు
- ప్రభుత్వవిప్,ఎమ్మెల్యే రాంచందర్ నాయక్

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్: రాష్ట్రాన్ని పదేండ్లు పాలించిన కెసిఆర్ అర్హులైన లబ్ధిదారులకు ఒక్క రేషన్ కార్డు అందించలేదని ప్రభుత్వవిప్,ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ అన్నారు.శుక్రవారం నరసింహులపేట,మరిపెడ, డోర్నకల్ మండల కేంద్రాల్లో రేషన్ కార్డుల పంపిణీ జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్కే దక్కుతుందని అన్నారు.ప్రజలు మెచ్చిన పాలన అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇది అధికారంగా భావించడం లేదని.. ప్రజలు తమపై నమ్మకంతో సేవ చేసే అవకాశం ఇచ్చారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతున్నాయి.నియోజకవర్గ అభివృద్ధికి 500 కోట్లు తీసుకొచ్చాను.కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజమైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి గూడు నిర్మిస్తున్నట్లు తెలిపారు.అనంతరం రేషన్ కార్డుల పంపిణీ జరిపారు.ప్రభుత్వం నుంచి ఇందిరమ్మ ఇండ్ల ఆడబిడ్డలకు తొలి దఫా సహాయం అందిందని చెబుతుండడం సంతోషంగా ఉందని అన్నారు.ప్రభుత్వ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కృతజ్ఞతలుతెలిపారురు.అదేవిధంగా మైనార్టీ పాఠశాల, కాలేజీలో సమస్యలను ప్రిన్సిపల్ లు రిజ్వాన,దాసరి స్వప్న వినతి పత్రం



అందజేశారు.జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్,ఇన్చార్జి రవీందర్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ సుధాకర్,డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సొసైటీ వైస్ చైర్మన్ శెట్టి వెంకన్న. పట్టణాధ్యక్షుడు సుమీర్ జైన్,హరికృష్ణ,మండల అధ్యక్షుడు జగదీష్, మాజీ ఎంపీపీ మేకపోతుల శ్రీనివాస్ శీలం శ్రీనివాస్,మాదా శ్రీనివాస్,హనుమ,రెడ్డబోయిన శంకర్, రంజాన్. ఏపూరి రమణ,దబ్బ శీను,మామిడి నాగరాజు,నాని యాదవ్,ఖాదర్ బాబా,కాసం శేఖర్,మున్నా,వీర బాయి తదితరులున్నారు.

# స్త్రీ ధరించే గాజుల మహత్యం.



ధనవంతులు రెండు చేతుల నిండా ఎన్ని బంగారు గాజులు వేసుకున్నా, ఒక్కొక్క చేతికి కనీసం రెండేసి మట్టి(గాజు) గాజులు వేసుకోవాలని శాస్త్రం చెప్తోంది. అమ్మవారి పూజల్లో పసుపు, కుంకుమలతో పాటు గాజులను కూడా ఉంచి పూజించడం మన ఆచారం. ముత్తయిదువులకు గాజులిచ్చి గౌరవించే సాంప్రదాయం మనది. ఎంత పేదింటి అన్నయినా చెల్లెలిని చూడడానికి వచ్చి తిరిగి వెడుతున్నప్పుడు ఓ పదో, పరకో చేతిలోపెట్టి 'గాజులు వేయించుకోమ్మా' అంటాడు. ఇలా స్త్రీ జీవితంలో గాజులు చోటు చేసుకుని, వారికి అందాన్నిస్తూ, జాగ్రత్తలు నేర్పుతూ, తాము పగలకుండా, మన సాంప్రదాయాలు పగలకుండా కాపాడుతూ వస్తున్న గాజులను గౌరవిస్తే మన సాంప్రదాయాలను గౌరవించినట్టే. గాజుల ధరించడం వలన స్త్రీలకు ఎన్నో ప్రయోజనాలున్నాయి. గాజులు ఒక్క స్త్రీ కే కాదు, పూర్వ కాలంలో పురుషులు కూడా ధరించేవారట. రానురాను ఈ ఆచారం స్త్రీలకు మాత్రమే అనేలా వచ్చింది. స్త్రీ మంచి చీరకట్టుకొని ఎన్ని నగలు మెడలో ధరించినా చేతులకు గాజులు లేవంటే అందమనేది రాదు కదా? గాజులు ధరించడం అనే సాంప్రదాయం, పుట్టిన పిల్లల నుండి వస్తున్నదే కదా? ఎలా అంటారా? పుట్టిన బిడ్డలకు దిష్టి తగలకుండా చేతికి నల్లని గాజులు వేస్తారు. అది కేవలం దిష్టి కోసమే కాదు, ఆ గాజుల నుండి వచ్చే సవ్వడులు, పసిపిల్లలను పలకరించి వారిలో బోసినవ్వులను పూయిస్తాయట. గాజులు ధరించడం వలన స్త్రీలలో నడవడిక మారుతుందట. ఎలా అంటే గాజులు ఎంత సున్నితంగా ఉంటాయో, గాజులు ధరించిన స్త్రీ అవి పగలకుండా సున్నితంగా నడుస్తుంది. అలాంటి నడకవలన, నడవడిక మారుతుందట. చేతి నిండా గాజులు వేసుకొని తిరుగుతుంటే సాక్ష్యాత్తు శ్రీ మహాలక్ష్మి ఇంటిలో తిరుగుతుందట. గాజులు అందంతో పాటుగా స్త్రీ సౌభాగ్యం ప్రతిబింబిస్తుంది. అందుకే గాజులు పగులకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. శ్రీమంతంలో మట్టి గాజులు ఎందుకు తొడుగుతారు అనే దానికి మరో అద్భుతమయిన కారణాలు ఉన్నాయి. అయిదవ నెలలో స్త్రీ గర్భంలో వుండే పిండానికి ప్రాణం వస్తుంది, శిశువు ఎంత సున్నితంగా వుంటుందో, తనను ఎంత జాగ్రత్తగా చూసుకోవాలో, గాజుల రూపంలో (గాజులు సున్నితమైనవే కదా) తెలిజేస్తారట. మోచేతికి మరియు మణికట్టుకు మధ్య ప్రాంతంలో వుండే నాడులు గర్భాశయ నాడులతో అనుసంధానం అయి ఉంటాయట. స్వల్ప వత్తిడి గాజుల ద్వారా కలుగజేయడం వలన గర్భాశయంలోని నాడులు కూడా అందుకు అనుగుణంగా ఉత్తేజితమయి, గర్భంలోని కండరాలు సరిగా పనిచేసే దానికి దోహదపడుతాయట. అంతేకాదు గాజులు ధరించిన చేతులు గర్భానికి దగ్గరగా ఉంటాయి కనుక గర్భంలో వుండే శిశువుకు గాజుల సవ్వడి స్పష్టంగా వినబడి, శిశువు వినికిడి శక్తి పెరిగేందుకు సహాయపడుతాయి. మల్లిపెద్ది రమేష్,వుదయం ప్రతినిధి, నాగర్ కర్నూల్ జిల్లా

# బీసీ హాస్టల్ కు సొంత భవనం నిర్మించాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్**

నాగర్ కర్నూల్ జూలై 25 (వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ హాస్టల్ కు సొంత భవనం లేదని వారు అన్నారు సొంత భవనం లేక విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు అద్దె భవనంలో రూములు సరిపోక నాన్న ఇబ్బందులకు విద్యార్థులకు గురవుతున్నారని వారన్నారు విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుపుతున్న నేటికీ విద్యార్థులకు యూనిఫార్మ్ షూస్ ప్లేట్లు దుప్పట్లు ఇవ్వనటువంటి పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే విద్యార్థులకు పంపిణీ చేయాలని వారు అన్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమారంగాన్ని అభివృద్ధి చేస్తున్నమని అన్ని వసతులు కల్పిస్తున్నామని మాయమాటలు చెప్పి విద్యార్థుల జీవితాలతో చెలగాలతో మాడుతుందన్నారు సంక్షేమ హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా మాయ మాటలు చెప్పి రోజులు గడుపుతున్నారు తప్ప విద్యారంగాన్ని గురించి పట్టించుకునే



పాపను లేదన్నారు కావున తక్షణమే బీసీ హాస్టల్ కు సొంత భవనం నిర్మించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో అభినయ్ తదితరులు పాల్గొన్నారు

# పింగిలి ఆర్థిక సదస్సు రాష్ట్ర ఆర్థిక సమస్యలను తీర్చేదిగా ఉండాలి !

**-ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి!!**






హనుమకొండ, జూలై 25(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో శుక్రవారం రోజున "డిజిటల్ ఎకానమీ ద ఇంపాక్ట్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆన్ గ్లోబల్ మార్కెట్స్ " అనే అంశంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐ సి ఎస్ ఎస్ ఆర్ ) హైదరాబాద్ సహకారంతో ,కళాశాల ఎకనామిక్స్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్,ఖమ్మం,నల్గొండ ఎం ఎల్ సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి మాట్లడుతూ తెలంగాణాలోనే అత్యంత సమర్థవంతమైన మహిళా కళాశాలగా పింగళి కళాశాలకు గుర్తింపు పొందినదనీ, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో ఈ కళాశాల మౌలిక వసతుల కల్పనకు,హాస్టల్ సౌకర్యాన్ని మరింత పెంపొందించుటకు, మహిళా యూనివర్సిటీగా గుర్తించ వాడటానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. ఈ జాతీయ స్థాయి ఆర్థిక సదస్సు ఫలితాలు రాష్ట్ర ఆర్థిక సమస్యలను తీర్చే విధంగా ఉండాలని సూచించారు. గౌరవ అతిథి గా విచ్చేసిన కాకతీయ ప్రొఫెసర్,సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ వి. సురేష్ లాల్ మాట్లాడుతూ నేటి సమకాలీన పరిస్థితుల్లో కృత్రిమ మేధా నిత్య జీవితంలో భాగంగా మారిందనీ ఆర్థిక రంగంలో పన్నెండు శాతం ఆర్థిక లావాదేవీలు డిజిటల్ ఎకానమీ ద్వారా జరుగుతున్నాయని అన్నారు.ఆత్మీయ అతిథిగా,ప్రధాన వక్తగా విచ్చేసిన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సి హెచ్ కృష్ణారెడ్డి కీలకోపన్యాసం చేస్తూ ప్రపంచ ఆర్థిక రంగంలో వస్తు మార్పిడి కాలక్రమంలో ద్రవ్య మార్పిడిగా, డిజిటల్ ఎకానమీగా రూపాంతరం చెంది నేడు వ్యవసాయం,ఆరోగ్యం, వ్యాపారం మొదలైన ప్రతీ రంగంలో డిజిటల్ ఆర్థిక లావాదేవీలు ముమ్మరంగా జరుగుతున్నాయని,ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ సంధి దశ ఈ డిజిటల్ లావాదేవీలకు ఉత్ప్రేరకంగా పనిచేసిందని, ఈ - కామర్స్ దిగ్గజం అమెజాన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ముప్పై అయిదు శాతంకు పైగా డిజిటల్ లావాదేవీలను నిర్వహిస్తున్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ కృత్రిమ మేధ ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా విస్తరించిందని, పరిశోధనరంగంలోని రీసెర్చ్ స్కాలర్లకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధిత అంశాలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రధానాచార్యులు మీనయ్య గ్లోబల్ మార్కెట్ లో డిజిటల్ ఎకానమీ ప్రాధాన్యతను వివరించారు. సెమినార్, కన్వీనర్ డా. పి.పద్మ జాతీయ సదస్సు యొక్క ఉద్దేశ్యాన్ని,లక్ష్యాలను, ప్రాధాన్యతను వివరించారు. ఈ జాతీయ సదస్సుకు 150 పరిశోధనా పత్రాలు వచ్చాయని ,ఇది సమకాలీన పరిస్థితుల్లో డిజిటల్ ఎకానమీ పై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ప్రాదాన్యతను సూచిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా అతిథులు జాతీయ సదస్సు నిర్వాహకులను అభినందించారు. ఈ సదస్సులో 150 పరిశోధక పత్ర వ్యాసాలతో కూడిన సావనేర్ ను, కన్వీనర్ డా. పి.పద్మ రచించిన ప్రత్యేక గ్రంథాన్ని ముఖ్య అతిథి, అతిథులు మరియు ప్రిన్సిపాల్,నిర్వాహకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.తదనంతరం అతిథులను పుష్పగుచ్చం,శాలువా,జ్ఞాపిక లతో ఘనంగా సన్మానించారు.వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు,పరిశోధకులు,ఔత్సాహికులు టెక్నికల్ సెషన్ లో తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా .సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం.అరుణ,అధ్యాపకులు డా. సామ్యూల్ ప్రవీణ్,డా. కె . శ్రీనివాస్,డా. రామకృష్ణారెడ్డి, పి డి సుజాత, మధు, సారంగపాణి,యుగంధర్ బాలరాజు, లకన్ సింగ్,సువర్ణ,రాజేశ్వరి,శ్రీలత,ఉదయశ్రీ,ప్రశాంతి,రాజు,రాజిరెడ్డి, రాంరెడ్డి ,రమేష్ కుమార్,మమత,సునీత కవిత,అరుణ,సుమలత,రత్నమాల, లక్ష్మీ కాంతం,వివిధ విభాగాల అధిపతులు మరియు భోధన బోధనేతర సిబ్బంది,ఇతర కళాశాలల అధ్యాపకులు,పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ నృసింహుని సేవలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**-దేవస్థానంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం**
**-ఆలయ అభివృద్ధి కి ప్రత్యేక ప్రణాళికలు**
**-పుష్కరాల్లోపు అభివృద్ధి పనుల పూర్తి**



ధర్మపురి జులై 25(వుదయం విలేకరి):శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకుని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం దేవస్థానం అభివృద్ధి పనుల్లో భాగంగా 12 లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా మంజూరు అయిన నిధులతో నిర్మించిన నాగమయ్య దేవాలయాన్ని, 15 లక్షల వ్యయంతో నిర్మించిన పుట్ట బంగారం మండపాన్ని,ఒక కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన కె ఎన్ ఆర్ షాపింగ్ కాంప్లెక్సను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

దేవస్థానం అభివృద్ధి పనుల్లో భాగంగా నాగమయ్యా దేవాలయం, పుట్ట బంగారం మండపం,షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించడం జరిగిందని, రానున్న రోజుల్లో ధర్మపురి క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ఎండోమెంట్ అధికారులు లతో కలిసి ప్రణాళికలు రూపొందించి సర్వే నిర్వహించామని తెలిపారు. దానిలో భాగంగా ఉగ్రనరసింహ స్వామి దేవాలయం పునర్నిర్మాణానికి 5.5 కోట్ల వ్యయం తో పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవాలయం చుట్టుపక్కల ప్రాంతంలో అభివృద్ధి పనులకు ప్రణాళిక రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి అనుమతితో,మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో పూర్తి చేస్తామని,2027లో రానున్న గోదావరి పుష్కరాలలోపు దేవస్థానం అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఓ సంకటాల.శ్రీనివాస్ , చైర్మన్ జుక్కు రవీందర్ ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, నాయకులు, కార్యకర్తలు,దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జులై 26, 27 తేదిల్లో ఎన్ రాంచందర్ రావు మహబూబ్ నగర్ జిల్లా లో పర్యటన

హైదరాబాద్ జూలై 25 : 26 జులై 2025 మరియు 27 జూలై 2025 న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో పర్యటిస్తున్నారు.26 జులై 2025 న మహబూబ్ నగర్ మరియు నారాయణపేట జిల్లాలలో పర్యటన ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరుతారు .ఉదయం 8.30గంటలకు షాద్ నగర్ వద్ద బిజెపి నేతలు స్వాగతం పలుకుతారు.ఉదయం 10 గంటలకు బాలానగర్ వద్ద బిజెపి నేతలు స్వాగతం పలుకుతారు. మధ్యాహ్నం 12 గంటలకు జడ్చర్ల వద్ద బిజెపి నేతలు స్వాగతం పలుకుతారు మధ్యాహ్నం 1 గంటలకు మహబూబ్ నగర్ లో బిజెపి నేతలు స్వాగతం పలుకుతారు. దేవాలయం లో పూజలు నిర్వహించిన అనంతరం స్థానికంగా ఉన్న వివిధ సంఘాలు తో సమావేశం అవుతారు మధ్యాహ్నం 3 .30గంటలకు మరికల్ వద్ద బిజెపి నేతలు స్వాగతం పలుకుతారు మధ్యాహ్నం 4.30 గంటలకు నారాయణపేట వద్ద బిజెపి నేతలు స్వాగతం పలుకుతారు.దేవాలయంలో పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు వివిధ వర్గాలు నాయకులు సమావేశం అవుతారు. రాత్రి 9 గంటలకు గద్వాల్ చేరుకుంటారు రాత్రి గద్వాలలో బస చేస్తారు.27 జూలై 2025న గద్వాల, వనపర్తి మరియు నాగర్ కర్నూల్ జిల్లాలలో పర్యటిస్తారు ఉదయం 8 గంటలకు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతారు.ఉదయం 8.30 గంటలకు వివిధ వర్గాలు, మేధావులు, మరియు కార్యకర్తలతో సమావేశం అవుతారు.ఉదయం 10 గంటలకు పెబ్బేరు వద్ద బిజెపి నేతలు స్వాగతం పలుకుతారు ఉదయం 11 గంటలకు వనపర్తి జిల్లా కార్యకర్తల సమ్మేళనంలో మరియు స్థానికంగా ఉన్న మేధావులు వివిధ వర్గాలతో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 3 గంటలకు నాగర్ కర్నూల్ బిజినపల్లి వద్ద బిజెపి నేతలు స్వాగతం పలుకుతారు మధ్యాహ్నం 3 .30 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కార్యకర్తల సమ్మేళనం మరియు వివిధ వర్గాలతో సమావేశం అవుతారు అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతారు.రాత్రికి నాగర్ కర్నూల్ నుండి హైదరాబాద్ చేరుకుంటారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లే డే వేడుకలు

ధర్మపురి జులై 25(వుదయం విలేకరి): క్లే డే (మట్టి దినోత్సవం ) పురస్కరించుకొని పట్టణంలో కుమ్మరి కులవృత్తి చేయు తాటికంటి నర్సయ్య ను ధర్మపురి లయన్ మిత్రులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్, అధ్యక్షులు మామిడాల రవీందర్ , కార్యదర్శి సర్జరావు,ఎల్.సి.ఎఫ్ రాపర్తి. నర్సయ్య ,రంగ.హరినాథ్ ఎడ్యుకేషనల్ కోర్డినేటర్ గట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

